# కల్కితురాయి

ప్రాచీనకాలంలో నెత్తికి ఒక చట్రం వెదురుదిగానీ, వెండి బంగారు వంటి ధాతువులతో చేసిందిగానీ పెట్టుకునే వారు. ఆటవికులు చట్రానికి యీకలమర్చి పెట్టుకునే వారు. అది గొప్పతనాన్ని వెల్లడిస్తుంది. ఒక్కొసారి దేముడికూడా మెరిసేయీకలున్న, లేదా మెరిసేతురాయి కిరీటంపెట్టేవారు. కృష్ణునికి సిగలో అమిర్చిన నెమలిపింఛం తురాయే పూర్వం నవాబులతలపాగాల్లో అందమైన తురాయివున్న నగ అమర్చేవారు తురాయి హూదాకి గొప్పతనానికీ, తెలివి తేటలకీ సమర్ధతకీ ప్రతీక

దేనికి నవ్వుతున్నావు? సుజీ! యెప్పుడూ నీలో నువ్వు నవ్వుకుంటావు పిచ్చిదనుకోరూ? పోనీ నాక్కూడా చెప్పు నేను కూడా నవ్వుతా నాకు నవ్వేరాదసలు. యెప్పుడూ మునమున లాడుతూ వుంటావు దయచేసి వండగనాడన్నా నవ్వుమొహం చూపిద్దూ ధర్మపత్నీ! అనిగేలిచేస్తాడు మావఁలాయన అయనేమో అయిదానికీ, కానిదానికీ కట్టుడు పళ్ళన్నీ కనబడేట్టు, చిగుళ్ళు గూడా కన బడేట్టు "అహహ!" అని నవ్వుతాడు. అంతనవ్వు నిజంగానే వచ్చిందా? యేమిటి విన్నారు? అని నిలదీస్తే, అలా పకపకా నవ్వుతూవుంటే, కట్టుడుపళ్లు చక్రం వ్యంతచిగుళ్ళకి బిగిసి పోతుందట. నెప్పిలేక సుఖంగా వున్నట్టుంటుందిట చట్రాలకి పొడిచల్లి పెట్టుకోమని, పొడివున్న డబ్బాలు నాలుగిచ్చాడు పళ్ళుకట్టిన వైద్యనాథుడు. నువ్వేమో నవ్వనీయవూ. కైకమ్మలాగా అన్నిటికీ నిలేసి నిగ్గదీస్తావు చావనా? అని విసుక్కుని లేచిపోతాడు మాముసలాయన పోనీ నువ్వైనా చెప్పాలి అన్నది సుగుణమ్మ సుజాతకి వరసకి తోడుకోడలౌతుంది. వాళ్ళ యిద్దరూ ఒకేయీడు.

మా ఆయన వాళ్ళమ్మకి కల్కితురాయి అమర్చివచ్చి, ఆసంగతి చెప్పినన్ను ఆనందించమంటున్నారు, అందుకని నవ్వువచ్చింది. కూచోసుగుణా! మామిడి పండుముక్కలు తిను అని ముక్కలు ముందుంచింది సుజాత మరోరెండు బంగిన పల్లి మామిడి పళ్లు ముక్కలు తరిగి గిన్నెలోపుంచి కత్తిపీట అవతలుంచింది.

సుగుణమ్మకూచుని ఒక్కొక్కముక్క యెత్తి నోట్లో వేసుకుంటున్నది. చెక్కుకూడా పల్చగా తీశావే సుజీ! నాకు మీకత్తిపీట కావాలి బలేపదును లేకపోతే యింత పల్చగా చెక్కుతీయలేవు అన్నది.

కాయలు తీసుకురా సుగుణా, నేతరిగిపెడతా. యెండలకు తట్టుకోలేక వడలి పోతున్నావు. మాయింటో మంచికత్తి వున్నది. దాంతోనాలుగు వచ్చాలు చేసి, కత్తి పీటతో ముక్కలుగా తరుగుదాము నేను ఆవకాయ యజ్ఞంముగించేశా. నీకోడలు పురిటి కెళ్ళిందై పాయె పిల్లలతో మీ సలాయనతో ఒక్కతెవే వేగుతున్నావు కోడలు యిప్పుడే యెక్కడొస్తుంది బిడ్డకు అయిదోనెల వెళ్ళాలేమో, వాళ్ళమ్మ చేతికిందచాలా మంది సహాయ పడేవారున్నారు. దయగా అన్నది సుజాత.

అందరిమనసూ నీమనసంత మెత్తనిదైతే బాగుండు, అంటూలేచి వెళ్ళింది సుగుణమ్మ

ఒక సంచీనిండా బారమసి మామిడి కాయలు మోసుకొచ్చింది. ముప్పైకాయలు. కిందపుంచింది.

కూచో కత్తితెస్తా అన్నది సుజాత

కూచుంటాలే నువ్వు చెప్పాల్సిందే.

సుజాత ఒక్కొక్క కాయే తొడిమిదగ్గరతరిగి తుడిచి నాలుగు వచ్చాలుగా పొడూగ్గా మామిడి కాయలు తరిగే పీట వున్న కత్తితో పచ్చాలుచేసి చావమీదవడేస్తున్నాది,

సుగుణమ్మ కత్తి అందుకుని జీడితొలగిస్తున్నది.

కానీ మరీ కబుర్లాడుతుంటే పనిభారం తెలియదు

నీ కెంత కుతూహలం: యేమీలేదు మాఆయన పుట్టింటి కెళ్లి తల్లిదండ్రులను సేవించి కాజువల్ లీవుసవ్యంగా వాడుకుని వచ్చేస్తుంటే మాఅత్తగారు అంటే వాళ్ళమ్మ, తనకు జ్ఞానోదయమైనట్టు వెలుతురు చూసినట్టు, నలుగురమ్మలకులెదుటా పెద మనుషులెదుటా, తప్పునాకొడుకుదే సుజాతదిగాదు. ఆవిడ ఆచారమూ. అలవాట్లూ అన్నీ మావే, తేడా లేదు వీడేమోసం చేశాడు. వీడే ఆవిడకి మడిమైలలు లేకుండా చేశాడు పిల్లల పెళ్లిళ్లూ తల పెట్టటంలేదు. అని వెల్లడించారుట.

అందులో నవ్వేందుకేమున్నదీ? జీడితొలగిస్తూ అడిగింది సుగుణ.

యెందుకు నవ్వురాదు సుగుణా! తొంభైయ్యో వడిలోకి నడిచినాక ఔదార్యం వెల్లడించి, సత్యం తెలిసినట్టు నటించి, కొడుకును మోసగిస్తే ఆకొడుతే భోలానాథ్ మాఅమ్మకి సత్యం గోచరమైంది. మొదట్లో అన్నవన్నీ యేదోప్రదేశంలో అన్నది అనినమ్మినన్ను టోకరావేసి తల్లిపాదాల ముందు పడేస్తే ఆమె, క్షమించాను. అందామని అంటే, అదొక ఘనతగా తలిచి కల్కితురాయి చేయించి ఆమెకిరీటంలో అమిర్చానని నవ్వువచ్చింది అన్నది సూజాత వేలుతెగకుండా, కాయలుజారకుండా జాగ

ర్తగా పీటమీగాడిలో పెట్టిక త్తితో నరుకుతున్నది. భారతయుద్ధం ముగిశాక దుర్యోధనుడు నేలకూలాక, ద్రౌపది రాజరాజైన ధర్మరాజు భార్య అయిందని అత్తగాంధారిద్రౌపది వద్దకు వెళ్ళి మా అబ్బాయితప్పువేశాడు అనిగొణిగిందట, అలాగే మా అత్త గారూ తన లాభం చూసుకునే అలాఅంటున్నదని అర్థమై నవ్వువచ్చింది,

సుగుణమ్మా నవ్వింది ఇదివరకే చాలా తురాయి యీకలు ఆమె కిరీటంలో గుచ్చాడని నవ్వావు అన్నాది.

జీడీలు తొలగించటమైపోయింది. జీడీల చాట దూరంగా పెట్టివచ్చింది. ఇద్దరూ ముక్కలు తరుగుతున్నారు,

ఆపాతవన్నీ ఒకెత్తూ ఇది చాలా వెలగలది. దీనిని మించినతురాయి వుండదు.

ఇదిపరకు తురాయిలెందుకుంచాడు భోలానాధ్ అప్పుడు చూపిన ఘనతేమిటి? అర్జునుడల్లే ప్రశ్న వేసింది సుగుణమ్మ.

మొదటేమో కోడలుగా అంగీకరించటానికి అభ్యంతరం చెప్పారు. పిల్లమంచిదేననుకో, మరివాళ్ళది పెద్దకుటుంబం అందరినీ రాకండా ఆపలేంగదా పల్లెటూరి గబ్బిలాయిలు, అని చెప్పి ద్వేషంలేదని చిన్న యీకగుచ్చారు. నాలుగుముక్కలు తరిగింది.

రావటంమానేస్తే కలుసుకోటంమానేస్తే యీకలు! యేరు కూరా అవసరం వుండేది గాదే. సుగుణ నవ్వింది మొండి మనిషి అనుకోరూ? అన్నికాయలు జరుపుకున్నాది.

మొండి తనం గొప్పవాడి లక్షణంట దానికి మరో చిన్న రంగుయీక తన తల్లో గుచ్చుకున్నారు. సుజాత చెడినముక్క అవతలికి నెట్టి మంచిదందుకున్నది,

మళ్లీమరొక యీకతో అవసరమే మొచ్చింది? నిన్ను వేరే వుంచాడుగా పారిల్లు మైలబడలేదు.

అప్పుడు ఔదార్యమూ ప్రేమేకనిపించాయి భోలానాథ్‌కి పండగ అని స్పెషల్ వంట చేశారుట అత్తగారు భోజనాల యీక అన్నీ ఓబుట్టలో సర్ది అటుపైన పెట్టిగూడకప్పి, బుట్ట కొడుకునెత్తిన పెట్టారుట అత్తగారు పిల్లలనీ దాన్ని తినమను. నేతితోచేశాను పిండివంట పావం పసికూనతో అన్నివస్తూ తానే వేసుకుంటున్నదట వినలేకపోయినాను. శాస్త్రీయంగా సలక్షణంగా జరిపేదాన్ని, అలా చేసుకున్నదేం శోభనం? అని కటతడి కొంగుతో అద్దుకున్నారుట నావద్దను వచ్చి అవన్నీ పిల్లలను పెట్టుకోమను పొట్లాలు విప్పిచూపుతూ. కొత్తయీక గూడా చూపారు సుగుణమ్మా! అదెందుకూ? అన్నా అది మా అమ్మకిరీటంలో గుచ్చటానికి అని నవ్వారు అలాగే మరోసారీ చూపారు అప్పుడు మేము మరోవూళ్లోవున్నాము భోలానాథ్‌కి బదిలీ అయివెళ్లాము వాళ్ళన్నను చూసి చాలా రోజులైందని, మాఆడబడుచు, భోలానాథ్ చెల్లెలు వచ్చింది ఇరవైరోజులున్నది. ఇల్లంతాతిరిగి మరచెంబూ దానిలోనాలుగు గ్లాసులూ నేను వాడక మూలగా వుంచానని గమనించి చాలా బావున్నది నువ్వువాడుకోటంలేదు స్టీలువి వాడుకుంటున్నావు దీనిని నేతీసికెళ్ళనా? అన్నారు తీసుకోండి చాలాబరువని వాడటం లేదు. అన్నాను దానిని మాఅత్తగారు నాకోసమని వదిలేసి వెళ్లారుట

నాకు చెప్పలేదు. వదినగారు యింటికెళ్ళిపోతూ దోవలోదిగి తల్లిని చూసి, మరచెంబూ చూపారుట అత్తగారు తిట్టికూతుర్ని కొట్టినంత పనిచేశారుట. నేను నాకోడలికిచ్చిన మరచెంబు నువెట్లాతెచ్చుకుంటా అనికూకలేశారుట అదంతావాతో చెప్పి ఔదర్యం చూపిందగానక యీక గుచ్చుబోతున్నానన్నారు, నాకు తెలియక తల్లిచెంబు కూతూరుకిచ్చా వండీ అని నవ్వాను

ఈమాటు సుగుణా నవ్వింది.

సగం కాయలు ముక్కలు చేశారిద్దరూ

త్వరగా కానీయి ముగించేయి పిల్లలు వచ్చేస్తారు, ఇంకావ టావార్పూ, ఆవకాయకి పాళ్లుకలపటం నూనె పోసి కలపటానికి టైంపడుతుంది వానవస్తుందేమో చెమటలు దిగ్గారుతున్నాయి సుజాతా అని తొందరపెట్టింది.

సుజాత నవ్వుతూ ముక్కలు చేస్తూ గబగబా చెప్పింది

తర్వాత చనవుగా స్వేచ్ఛగా వస్తూపోతూ, పట్టుచీరల మూటతెప్పించు యెన్నికచేసి కొనిపించుకుంటూ వంటమనిషి చేసిన తినుబండారాలు పొట్లాలు కట్టించుకుని ప్రయాణమై పోతూ. అమూల్యమైన సలహా పారేసి కొడుకును కూకలేసి వెళ్ళేవారత్తగారు.

అలా యేబాసిలాగా వుంచరాదుదాన్ని పుస్తెలతాడూ నల్లపూసలగొలుసూ కొని మెళ్లోవేయాలి. చేతులకి మూడుజతల బంగారు గాజులూ మెడలోగోవర్ధన గొలుసూ వుంచాలి. లేకపోతే సుజాత అక్కడికివచ్చి యేమైనా పనీ, వంటింటోపనీ

అందుకోటానికి పనికిరాదు. మట్టిగాజులు వేసుకుంటున్నది. మెడలో యి కడిగొలుసూనా? పట్టుచీరలేకటాలి. మడికినూలు చీర పనికిరాదు పాతసంగతులు యెవరుతవ్వి తలకెత్తవచ్చారూ అన్నారు అత్తగారు వెంటనే దానికో అమూల్యమైన యీక అమ్మెతలలో గుచ్చారు భోలానాధ్.

తర్వాత పిల్లలకు పెళ్లిళ్లు చేయాలనీ గుర్తుచేసి కర్తవ్యం షపదేశించినందుకు మరొకరంగు యీక యాత్రలుచేసివచ్చి, కాశీసమారాధన చేసుకుని, మాఅందరినెత్తినా గంగాజలం చల్లి పవిత్రం చేసి నల్లదారాలు స్వయంగా యిచ్చి కట్టుకోమని భేదభావం లేకుండా తుడిచేశారుట అత్తగారు.

ఆలా యీకలతో కిరీటం మిలమిలలాడింది. చివరికి కల్కితురాయి కొనితెచ్చి అందరి కంటాపడాలని కిరీటం మధ్య అమిర్చారుట అదంతా చెప్పారు.

సుగుణమ్మ నవ్వుతూ లేచింది.

పనిపూర్తి చేశాం సుజీ చేసినట్టేలేదు అని మామిడి ముక్క తట్ట నడుమున కెత్తుకున్నది

మళ్లువస్తా అంటూ వెళ్లింది

-❀❀-